ChimataMusic.com
Patha Patala Parnasala

# ఏ దివిలో విరిసిన పారిజాతమో

చిత్రం: కన్నె వయసు (1973)

పాడినవారు: బాలు

సంగీతం: సత్యం

గీత రచయిత: దాశరధి

---

పల్లవి:

ఏ దివిలో విరిసిన పారిజాతమో..

ఏ కవిలో మెరిసిన ప్రేమగీతమో

నా మదిలో నీవై నిండిపోయెనే

ఏ దివిలో విరిసిన పారిజాతమో..

ఏ కవిలో మెరిసిన ప్రేమగీతమో

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నీ రూపమే దివ్య రూపమై

నీ నవ్వులే నవ్య తారలై

నా కన్నుల వెన్నెల కాంతి నింపెనే

ఏ దివిలో విరిసిన పారిజాతమో..

ఏ కవిలో మెరిసిన ప్రేమగీతమో

చరణం 2:

పాలబుగ్గలను లేతసిగ్గులు పల్లవించగా రావే

నీలిముంగురులు పిల్లగాలితో ఆటలాడగా రావే

కాలి అందియలు ఘల్లుఘల్లుమన.. రాజహంసలా రా..వే

ఏ దివిలో విరిసిన పారిజాతమో..

ఏ కవిలో మెరిసిన ప్రేమగీతమో

<u>చరణం 3:</u>

నిదుర మబ్బులను మెరుపుతీగవై కలలు రేపినది నీవే

బ్రతుకువీణపై ప్రణయరాగములు ఆలపించినది నీవే

పదము పదములో మధువులూరగా కావ్యకన్యవై రా..వే

ఏ దివిలో విరిసిన పారిజాతమో..

ఏ కవిలో మెరిసిన ప్రేమ..గీ..తమో

ChimataMusic.com

Patha Patala Parnasala